


బుధవారం 16 జూలై 2025 పేజీలు : 10



# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణం

కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులో గౌడ సంఘం శ్రీ రేణుక శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం మూడవ రోజు నేత్రపర్వంగా సాగింది వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఒగ్గు కళాకారులు కరుణాకర్ నేతృత్వంలో గౌడ సంఘం సభ్యులు కుమ్మరి వారి ఇంటి నుండి గ్రామ ఆధ్వర్యంలో 7 అంతస్తుల బోనం ,ఎరుకల వారి ఇంటి నుండి ఎరుకలి బుట్టి పెద్ద గౌడు ఇంటి వద్ద నుండి ఘటం బాజా భజంత్రీలతో ఘనంగా ఎదుర్కొచ్చి ఆలయం వద్ద పట్టాన్ని వేసి ఎల్లమ్మ తల్లి ,జమదగ్ని ల కళ్యాణం నేత్ర పర్వాంగా నిర్వహించారు.

# మాకు అనుమతి ఉంది మా ఇష్ట రాజ్యాంగ తవ్వకాలు జరుపుతాం

ప్రశ్నిస్తే పరోక్షంగా బెదిరింపులు

ఎంత లోతైన గుంతలు తాగుతాం మైనింగ్ అధికారులు మా గుప్పిట్లో ఉన్నారు

శివంపేట్ శివారులలో అనుమతులు. మనోహరాబాద్ మండల్ లోని పరిశ్రమలకు మట్టి తరలింపులు

అనుమతి పేరుతో లోతైన గుంతలు



# అందోల్ నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ , హెల్త్ కేర్ హబ్‌గా మారుస్తా



అందోల్ నియోజకవర్గం లో పలు పాఠశాలలు కళాశాలలు పరిశీలించిన మంత్రి

అందోల్ జోగిపేట జాతీయ రహదారి విస్తరణ పనులు పరిశీలించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

అందోల్ నియోజకవర్గం ను ఎడ్యుకేషన్ హబ్ , హెల్త్ కేర్ హబ్ గా మార్చనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భముగా పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ... అందోల్ నియోజకవర్గాన్నిరాష్ట్రంలో ప్రత్యేక ఎడ్యుకేషన్ హబ్ గా మార్చనున్నట్లు తెలిపారు . అన్నిరంగాలలో అభివృద్ధి చేసి, విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు.



# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

నాసిరకం ఆహార పదార్థాలు వండడం పై అదనపు కలెక్టర్ ఆగ్రహం

పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

# విద్యార్థి దశను దిశను మార్చేది చదువు ఒక్కటే

**ముందస్తు భవిష్యత్తు దృష్ట్యా గోల్ ఏర్పాటు చేసుకొని లక్ష్యం వైపు ముందుకు వెళ్లాలి**

**గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు**

**అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలి**

**హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి**



**హుస్నాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి):** విద్యార్థి దశను దిశను మార్చేది చదువు ఒక్కటే అని హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెలగడ్డ బాయ్స్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ విద్యార్థులకు క్రమశిక్షణ, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి షీటీం బృందంతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దన్నారు. ముందస్తు భవిష్యత్తు గురించి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని లక్ష్యం వైపు ముందుకు వెళ్లాలన్నారు. సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా, అసభ్యకరంగా మాట్లాడిన, ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కృష్ణరెడ్డికి సన్మానం



**జగదేవపూర్: జూలై 15(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ కృష్ణరెడ్డిని మంగళవారం బిఆర్ఎస్ యువ నేత నారపాక పరశురామ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## మహిళలు ఆరోగ్యమే లక్ష్యం

**- ఏపిఎం కిరణ్**



**జగదేవపూర్: జూలై 15(ప్రజాజ్యోతి)** మహిళలు ఆరోగ్యమే లక్ష్యం ముందుకు సాగాలని ఏపిఎం కిరణ్ అన్నారు. మహిళా శక్తి సంబరాలలో భాగంగా మంగళవారం జగదేవపూర్ సంతోష మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జగదేవపూర్, తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విఏలు, ఓబీలు, విఓఏలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్య లక్ష్యమన్నారు. ప్రతి నెల వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. హిమోగ్లోబిన్, %డి12, డీ%3, ఎల్ ఎఫ్ టీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పల్లవి, డాక్టర్ రాజశేఖర్, స్టాఫ్ నర్స్ కల్పన, నాగరాని, సూపర్ వైసర్ జితేందర్ రెడ్డి, శ్వేతా, టెక్నీషియన్ మధు, ఫార్మసిస్టు నారాయణ, ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్, సీసీ లు రమేష్ రెడ్డి, బాబు,బాలస్వామి, చంద్రకళ, ఆపరేటర్ నవీన్ రెడ్డి, అకౌంటెంట్ షబానా, విఓఏలు సరళ సరిత, అశ్విని, మాధవి, అనూష, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న పాట




**జగదేవపూర్: జూలై 15(ప్రజాజ్యోతి)**

పల్లవి: కరుణించవే వానదేవా ..
మా కష్టాలను తీర్చిపోవా...(క)
మా కన్నీళ్లను తుడ్చిపోవా..(క)
1. నా చెమట చుక్కలకు లెక్కలేదు.
నీ చినుకు కోసం చూసుడయ్యే..
నల్ల మేఘాల చూసి మురుసుడయ్యే..
నా చేను చెలక చూసి గుండె దరువయ్యే... (క).
2. పత్తి చెనును పలకరించిపోవా.
మక్కా చెనును ముద్దాడిపోవా..
వరినారు అలకను వద్దని పోవా.
ఊరి చెరువుకు చుట్టమై పోవా.. (క).
3. పసిబిడ్డ పాలకు ఏడ్చినట్లు.
నా పంట చెను గొంతు ఎండిపొవట్టే..
మృగశిర మగశిర అయ్యే...
ఆరిద్ర ఆశలు నిరుగారే...(క)
4. పెద్ద, చిన్న పూసాల..
కార్తెల పైనే ఆశలయ్యే.
చినుకు లేక చింత ఎక్కువైతంది..
గడ్డిగసం లేక గోదా గొడ్డుబొయింది... (క).
5. వాగులు వంకలు నిండేలా..
రైతన్న మనసు గెలిచేలా.
ఒక్కసారి వచ్చిపోవామ్మ..
వానమ్మ నీకు వందనలమ్మ.(క)

**రచన....కె.పరశురామ్.**

## కొండా సుస్మిత ఎంట్రీపై ఉత్కంఠ

**వరంగల్ :** కొండా దంపతుల ఎపిసోడ్‌తో వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. సురేఖ, మురళి దంపతుల కుమార్తె కొండా సుష్మితా పటేల్ పొలిటికల్ ఎంట్రీ కూడా చర్చకు దారి తీసింది. గత కొంతకాలంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న సుష్మితా ఇటీవల తన సోషల్ మీడియాలో 'పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి' అని పేర్కొనడం చర్చకు దారితీసింది. ఇది వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలు సృష్టిస్తోంది. కొండా దంపతుల రాజకీయ వారసురాలిగా సుష్మితను రంగంలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా ఆమె పేరు వినిపించింది, పరకాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే చివరి నిమిషంలో ఆ సీటును రేవూరికి కేటాయించడంతో ఆమె వెనక్కి తగ్గింది.వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు చెలరేగుతున్న సమయంలో కొండా సుష్మితా పటేల్ తన ఇన్‌స్టాగ్రామ్ బయోను 'పరకాల ఆస్పిరెంట్' (పరకాల టికెట్ ఆశిస్తున్నాను) అని అప్‌డేట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మె?దలైంది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొండా దంపతులపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇది వరకే వివరణ ఇచ్చిన కొండా మురళీ తాజాగా.. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ లిఖితపూర్వకంగా వివరణ అందజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ కూతురి రాజకీయ ఎంట్రీపై కొండా దంపతులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తమ కూతురు ఆలోచనను తాము కాదనలేమని అన్నారు. తనలో ప్రవహించేది తమ రక్తం కాబట్టి.. వారసత్వం కొనసాగుతుందని అన్నారు.తన రాజకీయ భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. అయితే, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో దానికి కట్టుబడి ఉంటామని ఆమె తెలిపారు. మరోవైపు కొండా మురళి మాత్రం కొంత భిన్నంగా స్పందించారు. తన కూతురు ఎక్కడి నుంచి పోటీ చేయడం లేదని చెప్పారు. ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోలా ఉంటుందని.. తన కూతురు తొందరపడి అన్నదో.. ఆలోచించి అన్నదో తనకైతే తెలియదని అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం వరంగల్ పాలిటిక్స్‌లో హాట్ టాఫిక్‌గా మారాయి. ఆమె పొలిటికల్ ఎంట్రీపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## ప్రజా పాలన ప్రభుత్వంలో కనీసం చెత్త తీసే పరిస్థితి లేదు

**తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత**

**జగిత్యాల**ప్రజాపాలన పేరుతో అధికారంలో కొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చెత్త తీసే పరిస్థితి లేదని తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ అన్నారు.మంగళవారం జగిత్యాల రూరల్ మండలం రఘురాముల కోట గ్రామంలో జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత- సురేష్‌నాయకులతో కలిసి శ్రమ దానం చేశారు.. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చెత్త తీసే పరిస్థితి లేని ఈ ప్రజా ప్రభుత్వం అందుకే మా నాయకుల తో కలిసి ఈ రోజు చెత్త తీసే

## ప్రియుడి కోసం...

## భర్తను హత్య చేసిన స్వాతి

**నల్గొండ :** వివాహేతర సంబంధాలు పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి. తమ సంబంధానికి అడ్డుగా ఉన్నారన్న కోపం హత్యలకు దారితీస్తున్నాయి. ఇలా కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడంతోపాటు.. బాధితుల బిడ్డలు అనాథలుగా మారుతుండడం అందరిని కలవరపెడుతోంది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించిన భార్య.. ప్రియుడు, తమ్ముడితో కలిసి భర్తను హత్య చేయించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం చేసింది. పోలీసులు రంగంలోకి దిగడంతో భార్య చివరికి కటకటాల పాలైంది. యాదాద్రి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తువుల స్వామి(38)కి మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన స్వాతితో 2005లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పల్లెర్లలోనే ఉంటూ భువనగిరి పట్టణంలోని ఓ ట్రాక్టర్ షోరూంలో మేనేజర్ గా స్వామి పనిచేస్తున్నాడు. భార్య స్వాతి కూడా ఇదే షో రూమ్ లో పని చేస్తోంది. ఇదే సమయంలో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ కు చెందిన సాయికుమార్ తో

# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణం







?హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి.

?ఘనంగా బోనాలు.. అలరించిన డోలు కళాకారుల విన్యాసాలు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జులై 15** మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులో గౌడ సంఘం శ్రీ రేణుక శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం మూడవ రోజు నేత్రపర్వంగా సాగింది వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఒగ్గు కళాకారులు కరుణాకర్ నేతృత్వంలో గౌడ సంఘం సభ్యులు కుమ్మరి వారి ఇంటి నుండి గ్రామ ఆధ్వర్యంలో 7 అంతస్తుల బోనం ,ఎరుకల వారి ఇంటి నుండి ఎరుకలి బుట్టి పెద్ద గౌడు ఇంటి వద్ద నుండి ఘటం బాజా భజంత్రీలతో ఘనంగా ఎదుర్కొచ్చి ఆలయం వద్ద పట్టాన్ని వేసి ఎల్లమ్మ తల్లి ,జమదగ్ని ల కళ్యాణం నేత్ర పర్వాంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో భారీగా భక్తులు పాల్గొన్నారు కళ్యాణం అనంతరం ఆలయం వద్ద మహా అన్న దాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఎల్లమ్మ కళ్యాణానికి విచ్చేసిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కల్యాణ ఉత్సవానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆలేరు జనగామ డోలు వాయిద్య కళాకారులు సుహాసిని రెడ్డికి డోలు చప్పులతో ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ దంపతులు సుహాసిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆకట్టుకున్న బోనాలు జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం బోనాల ఘట్టం ఆకట్టుకుంది ఒగ్గు పూజారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని బ్యాండు మేళాలతో డీజే సౌండ్ తో నృత్యాలు చేస్తూ భారీ ఊరేగింపుగా బయలుదేరి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు మహిళా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం పోసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్, కమిటీ సభ్యులు పొన్నం మనోహర్ గౌడ్, పెంటా గౌడ్ యాద గౌడ్ రాజు గౌడ్, వీర గౌడ్ ,దశరథ గౌడ్ ,సిహెచ్ మనోహర్ గౌడ్, మధు గౌడ్, రమేష్ గౌడ్ ,రవి గౌడ్ ,శేఖర్ గౌడ్ ,కృష్ణ గౌడ్ ,వీరేష్ గౌడ్ ,గణేష్ గౌడ్, గ్రామ గౌడ సంఘం యువకులు గ్రామ ప్రజలు వివిధ నుండి భారీగా తరలించిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు అనుమతి ఉంది మా ఇష్ట రాజ్యాంగ తవ్వకాలు జరుపుతాం

ప్రశ్నిస్తే పరోక్షంగా బెదిరింపులు

ఎంత లోతైన గుంతలు తాగుతాం మైనింగ్ అధికారులు మా గుప్పిట్లో ఉన్నారు

శివంపేట్ శివారులలో అనుమతులు. మనోహరాబాద్ మండల్ లోని పరిశ్రమలకు మట్టి తరలింపులు

అనుమతి పేరుతో లోతైన గుంతలు



మనోహరాబాద్ జూలై 15( ప్రజా జ్యోతి ),మైనింగ్, రెవెన్యూ అధికారుల నుండి పర్మిషన్లు ఒకచోటకు తరలిస్తామని ఆర్డర్ కాపీ తీసుకొని మరోచోటీకి మట్టిని తరలిస్తూ లక్షల్లో దోచుకుంటున్న అక్రమ మట్టి వ్యాపారస్తులు.. స్థానికులు ఇదేమిటని ప్రశ్నిస్తే మీ ఆస్తి అమ్ముకుంటున్నామా అని ఎదురు ప్రశ్నిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటన మెదక్ జిల్లా మనోహరబాద్ మండలంలోని టీజీ ఇండస్ట్రీస్ ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, పరిశ్రమలలో, పోతారం భూమి రికార్డు శివంపేట్ మండలంలో లింగారెడ్డిపల్లి రెసిడెన్షెల్ స్కూల్ ప్రభుత్వ భూమి వెనుక భాగంలో చోటు చేసుకుంటుంది. ఒకప్పుడు గుట్టు చప్పుడు కాకుండా రాత్రుల్లో అక్రమ మట్టి కార్యకలాపాలు కొనసాగించేవారు కానీ గత కొన్ని రోజుల నుండి యదేచ్ఛగా పగలే టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. అడవి ప్రాంతాల నుండి జెసిబిల సహాయంతో మట్టిని స్తంభాల లోతులో నుండి తీస్తూన్నారు ఎవరైనా నిలదీస్తే మీ సొమ్మేం పోతుంది అధికారులే మాకు పర్మిషన్లు ఇచ్చి కొట్టుకోమని హామీ ఇస్తున్నారని వారు అంటున్నారు. వీరు అంటున్న ఈ మాటలకు అధికారులు పొందు తున్నారనేది నిజం... కానీ ఎంత మట్టుకు మైనింగ్ పర్మిషన్లు నిజమో, ఏ స్థాయిలో, ఏ పరిధి వరకు ఇస్తున్నారో వారికి తెలియదు, కానీ అక్రమ మట్టి వ్యాపారస్తులు మాత్రం విచ్చలవిడిగా ప్రకృతికి పట్టుకొమ్మగా ఉంటున్న భూతల్లిని చీల్చి మట్టిని దండు కుంటున్నారు. జెసిపిల ద్వారా మట్టిని తీసిన ప్రాంతం భారీ గోతులుగా మారి వర్షపు నీరు నిలిచి పోవడంతో లోతు ఏర్పడక పశువులైన బర్లు, మేకలకు, వాటిని కాచే వారికి ప్రమాదాలు చోటు చేసుకుంటూన్నాయనేది సత్యం. ఏది ఏమైనాపటికి మైనింగ్ అధికారులు వివిధ శాఖల అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి




**మునిపల్లి జూలై 15 (ప్రజా జ్యోతి)** పి ఆర్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు. 2025 సంవత్సరానికి సంబంధించి పీఆర్ టీయూ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మునిపల్లి మండలంలో మంగళవారం నాడు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభు ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలని సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయులను ఆందోళనకి గురిచేస్తున్న సీపీస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఈ అంశాన్ని రాష్ట్రప్రభుత్వం కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉంచిందని, సీపీస్ రద్దు చేసి ఈ హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.... అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డిఏ లని విడుదల చేసి ఒకే విడతలో బకాయిలను చెల్లించాలని,పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకి అందవలసిన ప్రయోజనాలు, మెడికల్ బిల్ లు,ఆర్జిత సెలవుల నగదు,జీపీఎస్ నగదు వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు జమచేయాలని మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేసీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.. వర్క్ అడ్జస్ట మెంట్ విషయంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అనుసరిస్తున్న రేషియో ప్రకారం ప్రాథమిక పాఠశాలలలో విద్య కుంటుబడే అవకాశం ఉందని ప్రతి 15 మందికి పిల్లలకి ఒక టీచర్ ఉండేలా వర్క్ అడ్జస్ట్ మెంట్ చేసి, ప్రతి ప్రాథమిక పాఠశాలో ఒక పి ఎస్ హెచ్ ఎం పోస్ట్ ఉండేలా చూడాలని కోరారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ ఈ సంవత్సరం సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభిస్తుందని సభ్యత్వ నమోదుకు సహకరించిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ నాటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రాష్ట్ర నాయకులు ఉమేష్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వీరయ్య, వీరన్న,మండల నాయకులు భాస్కర్ రెడ్డి, సిద్దేశ్వర్, కిష్టయ్య, రాజు, కరుణాకర్ రెడ్డి, గోపాల్, రమణ, ఇతర నాయకులి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిసి మహా ధర్నాకు వెళ్లిన జగదేవపూర్ నేతలు




**జగదేవపూర్: జూలై 15(ప్రజాజ్యోతి)** హైదరాబాదులో తలపెట్టిన బీసీ మహా ధర్నకు జగదేవపూర్ మండల బీసీ నేతలు తరలి వెళ్లారు. ఎంపీటీసీ పోరం జిల్లా మాజీ అధ్యక్షులు కిరణ్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ బిసి సంఘం నేతలు రవి, నరసింహులు, ఐలయ్య, భాస్కర్, బాల కిషన్, ఐలం, రాజు, సత్యం తదితరులు వెళ్లారు.

# అందోల్ నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ , హెల్త్ కేర్ హబ్ గా మారుస్తా.

**అందోల్ నియోజకవర్గం లో పలు పాఠశాలలు కళాశాలలు పరిశీలించిన మంత్రి**

**అందోల్ జోగిపేట జాతీయ రహదారి విస్తరణ పనులు పరిశీలించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**



**సంగారెడ్డి , జూలై 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** అందోల్ నియోజకవర్గం ను ఎడ్యుకేషన్ హబ్ , హెల్త్ కేర్ హబ్ గా మార్చనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భముగా పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ... అందోల్ నియోజకవర్గాన్నిరాష్ట్రంలో ప్రత్యేక ఎడ్యుకేషన్ హబ్ గా మార్చనున్నట్లు తెలిపారు . అన్నిరంగాలలో అభివృద్ధి చేసి, విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. ఆందోల్ నియోజకవర్గంలోని (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ) పాఠశాల ను మంత్రి సందర్శించారు. ఈ పాఠశాలలో నిధులతో నిర్మించిన ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ బ్లాక్, విద్యార్థుల కోసం అందిస్తున్న భోజన మెనూ మొదలైన వసతులను సమీక్షించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈనేడు ప్రభుత్వ పాఠశాలలు , ప్రైవేటు స్కూళ్లకంటే మెరుగైన మౌలిక వసతులతో ముందున్నాయి. విద్యార్థులు క్వాలిటీ విద్యనూ, పోషకాహారాన్నీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాక, నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను అందించేందుకు చర్యలు చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ ఫెసిలిటీలు, కంప్యూటర్ విద్య, సైంటిఫిక్ ల్యాబ్స్ వంటివి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి వివరించారు. అనంతరం ఆందోల్ పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర వసతుల మంత్రి స్వయంగా పరిశీలించారు. సామాజిక అవసరాలను తీర్చేలా నర్సింగ్ విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి, త్వరలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ల్యాబ్‌లు, తరగతి గదుల నిర్వహణ లను పరిశీలించి, మెరుగుదలపై సూచనలు ఇచ్చారు. మహిళా విద్యను ప్రోత్సహించేందుకు ఈ పాలిటెక్నిక్ కాలేజీ కీలక పాత్ర పోషించనుందని మంత్రి వివరించారు. పర్యటనలో భాగంగా నాందేడ్ జాతీయ రహదారి నుండి జోగిపేట-ఆందోల్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి పనులు పరిశీలించారు. అందోల్ ఫ్లైఓవర్ నుండి జోగిపేట పట్టణానికి చేరుకునే ప్రధాన మార్గంగా అభివృద్ధి చేస్తున్న ఈ రహదారి ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు అందించనుందన్నారు . రోడ్డు విస్తరణతో ఆర్థిక కార్యకలాపాలు వేగంగా జరుగుతాయి. ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుంది. అందుకే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి , అని మంత్రి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 17న జగదేవపూర్ మండల భవన నిర్మాణ కార్మికులు ప్రథమ మహాసభను జయప్రదం చేయండి.

**సిద్దిపేట బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్**

**జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపు.**



జగదేవపూర్: (ప్రజాజ్యోతి) జులై 17వ తేదీ గురువారం రోజున జగదేవపూర్ మండలంలోని భవనిర్మాణ కార్మికుల మండల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ కార్మికులకు పిలుపునిచ్చారు మంగళవారం రోజున మండలంలోని మునిగడప వట్టిపల్లి చాట్లపల్లి గుబ్బడి తీగుల్ నర్సాపూర్ తదితర గ్రామాల్లో కార్మికులను కలిసి అనంతరం రవికుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 52 రకాల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారి హక్కులను కాలరాస్తున్నారని ఇప్పటికే ఉన్నటువంటి 29 చట్టాలను రద్దుచేసి 1996లో సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు చట్టాన్ని సవరణ చేసి దాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం మూలంగా అటువంటి లబ్ధి చేకూరకుండా కార్పొరేట్ శక్తుల ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి దారులు చూపెడుతున్నారని ఈ సరైన పద్ధతి కాదని భవనిర్మాణ కార్మికులు సమాజానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అందుకు ఇప్పటికే ఉన్న వెల్ఫేర్ బోర్డులో సెస్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కార్మికుల అవసరాలకు అభివృద్ధికి ఉపయోగపడే విధంగా నిధుల నువ్వు ఖర్చు చేయాలని కాని దానికి విరుద్ధంగా నిధులను దారి మళ్ళించి మొండి చేయు చూపుతున్నారని ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అందుకు కార్మిక వర్గం ఐక్యం చేయడానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు మండల కన్వీనరు మరాఠీ కృష్ణమూర్తి మరియు కార్మికులు పాల్గొన్నారు

## బోనమెత్తిన కన్నాన్ పల్లి గౌడన్నలు

**-అలరించిన పోతురాజుల విన్యాసాలు, శివసతుల పూనకాలు**



**అందోలు, జూలై 15, (ప్రజాజ్యోతి):** ఆషాడ మాసం సందర్భంగా కాన్నాన్ పల్లి గౌడన్నలు రేణుక ఎల్లమ్మ తల్లికి మంగళవారం బోనాలు సమర్పించారు. డప్పు వాయిద్యాల నడుమ కొనసాగిన పోతురాజుల విన్యాసాలు, శివసతుల పూనకాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామంలోని గౌడన్నల ఇళ్ల నుండి బోనాలు నింపుకొని ఊరి చివరన ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా తరలి వెళ్లారు. అమ్మవారికి బోనాలు సమర్పించిన అనంతరం లోక కళ్యాణార్థం కళ్యాణం జరిపించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఎస్సై రఘుపతి కి ఘనంగా వీడ్కోలు.



**రాయపోల్ జూలై 15 ప్రజా జ్యోతి** గత రెండు సంవత్సరాలుగా రాయపోల్ ఎస్ఐ గా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా గజ్వేల్ ఎస్ఐగా బదిలీ అయిన విక్మర్తి రఘుపతికి పోలీస్ శాఖ మరియు రాయపోల్ ప్రెస్ క్లబ్ తరఫున ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ ఏసిపి కె. నర్సింలు,తొగుట సిఐ షేక్ లతీఫ్ హాజరయ్యారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం విఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో తొగుట సర్కిల్ పరిధిలో ఇటీవల బదిలీ అయిన ఎస్ఐలకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నర్సింలు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు, పదవి విరమణలు సహజమని పేర్కొన్నారు. ఎస్సై రఘుపతి గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో చక్కని సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందారాని తెలిపారు. సీఐ లతీఫ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడ రాజీ పడకుండా నిక్కచ్చిగా పనిచేసి ప్రజలు, అధికారుల చేత ప్రశంసలు పొందాలన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ నూతన ఎస్సై మానస, దౌల్తాబాద్ నూతన ఎస్సై అరుణ్ కుమార్,గజ్వేల్ శ్రీరామ్ ప్రేమ్ దీప్, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఉపాధ్యక్షులు కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి ఉషనగల్ల శ్రీనివాస్, కోశాధికారి ఉషనగల్ల నర్సింలు, జర్నలిస్టులు మన్నె గణేష్,యాదగిరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

నాసిరకం ఆహార పదార్థాలు వండడం పై అదనపు కలెక్టర్ ఆగ్రహం

పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



సంగారెడ్డి, జూలై 15, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన హత్నూర లోని గురుకుల పాఠశాలను సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గురుకుల పాఠశాల లోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వసతి భోజనం మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని వంటగది, స్టోర్ రూమ్ , డైనింగ్ హాల్ను పరిశీలించారు.వసతి గృహంలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాసిరకంగా ఉండడంతో సంక్షేమ అధికారి మోహన్ నాయక్ పై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం భోజనం నాణ్యత లోపించడం , గురుకుల పాఠశాల భవనం మరమ్మతులు చేపట్టకపోవడం పై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన వస్తువులతో రుచికరమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు . వెంటనే గురుకుల పాఠశాల ఆవరణ పరిశుభ్రపరచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని , ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి):ఏరానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మంగళవారం అక్కన్నపేట మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలన్నారు.

# హుస్నాబాద్ లో కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



హుస్నాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి): గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదు చేసిన కేసుల నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని స్థానిక కోర్టులో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి తోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు న్యాయవాది చిత్తారి రవీందర్ సమక్షంలో హాజరయ్యారు. గౌరవెల్లి ప్రాజెక్టు పై గత ప్రభుత్వ హయాంలో పోరాడితే అక్కన్నపేట, హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టారని కేడం లింగమూర్తి తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, హక్కు శ్రీనివాస్ తోపాటు ఇంకా 12 మందిపై కేసులు పెట్టారన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులపై గత ప్రభుత్వం అక్రమంగా దాడులకు పాల్పడిందని, వారికి మద్దతుగా నిలిచినందుకు తమపై కేసులు పెట్టిందన్నారు. ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ భూ నిర్వాసితులకు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించేలా కృషి చేస్తున్నామన్నారు. కోర్టుకు హాజరైన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంకు చందు, అక్కు శ్రీనివాస్, కోమటి సత్యనారాయణ, వల్లపు రాజు, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి తదితరులు ఉన్నారు.

# మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతం చేయాలి

మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

మహిళా శిశు సంక్షేమంపై సమీక్ష నిర్వహించిన ... జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి , జూలై 15 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :- సంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అవగాహన పెంచుతూ సౌండ్ లైబ్రరీ వంటి వినూత్న కార్యక్రమాలపై సమీక్ష, అలాగే సఖి కేంద్రం ద్వారా మహిళల హక్కుల పరిరక్షణ, జిల్లా మహిళా సాధికారత ద్వారా జరుగుతున్న కార్యక్రమ సేవలు, నైతిక, న్యాయ సహాయ సేవలపై కార్యాచరణ ప్రణాళికలను పునః సమీక్షించారు .ఈ సందర్భముగా జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్ ద్వారా పూర్వ ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవల అమలును సమీక్షించారు. అలాగే, మిషన్ వాత్సల్య పథకం ద్వారా పిల్లలకు ఇవ్వబడే స్పాన్సర్‌షిప్, దత్తత, బాలసదనాలు, శిశురక్షణ కేంద్రాల నిర్వహణపై వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య ... మాట్లాడుతూ జిల్లా మహిళ సాధికారత, సఖి కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతంగా చేయాలని సూచించారు .మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని తెలిపారు . అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆహారం, విద్య, ఆరోగ్య పరిరక్షణపై నిరంతర పర్యవేక్షణ జరపాలని పేర్కొన్నారు . దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు . ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓలు చంద్రకళ, సుజాత, డీసీపీఓ రత్నం, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సౌమ్య, జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, సఖి కేంద్రం కోఆర్డినేటర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# గవ్వ వంశీధర్ రెడ్డి ని పరామర్శించిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కోహెడ, జూలై 15 (ప్రజా జ్యోతి) బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరియు గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు కుడికాలు గాయపడిన నేపథ్యంలో, ప్రస్తుతం వారు కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి వంశీధర్ రెడ్డి ని స్వయంగా పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఆయన పూర్తిగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి మళ్లీ రావాలని ఆకాంక్షిస్తూ మానసికంగా ఉత్సాహాన్ని కలిగించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యువ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్, నిమ్మల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.